శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## రాష్ట్ర ప్రజల సుభిక్షత కోసం కాకాణి ప్రార్థనలు



**నెల్లూరుటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రజలు సఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని, రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా వైయస్. జగన్‌మోహన్‌రెడ్డి ఉండాలని కోరుకుంటూ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి రొట్టె పట్టుకున్నారు. శనివారం మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి బారా షాహిద్ దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం స్వర్ణాల చెరువులో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ప్రజలందరి మేలు కోరే వివిధ సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైయస్. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా ఉండాలని ఆకాంక్షిస్తూ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, నగర మేయర్ పోట్లూరి స్రవంతిజయవర్ధన్ నుంచి రొట్టెను మార్చుకున్నారు. కాకాణి మాట్లాడుతూ ప్రఖ్యాతిగాంచిన బారా షాహిద్ దర్గా రొట్టెల పండుగను నభూతోనభవిష్యత్ అన్నట్లుగా అత్యంత వైభవంగా నిర్వహించామన్నారు. నెల్లూరుజిల్లా కీర్తిప్రతిష్టలు నలుదిశలా వ్యాపించేట్లు, లక్షలాదిగా తరలివచ్చిన భక్త జనులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బ్రహ్మాండంగా ఏర్పాట్లు చేశామన్నారు. శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఐదు రోజుల పాటు ఇక్కడే తిష్టవేసి, ముందస్తు ప్రణాళికలు రచించి, ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసి అధికారుల సహకారాలతో రొట్టెల పండుగను ఘనంగా నిర్వహించారని కొనియాడారు. అదేవిధంగా బారా షాహిద్ దర్గా అభివృద్ధికి ముఖ్యమంత్రి 15కోట్ల రూపాయాల నిధులు మంజూరు చేశారని, కేవలం కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కృషి, పట్టుదల వల్లనే సాధ్యమైందన్నారు. ఇందుకుగాను నెల్లూరు ప్రజలందరి తరుపున రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలన్నారు. ఈకార్యక్రమంలో నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నగర మేయర్ పోట్లూరి స్రవంతి, వైయస్ఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, కార్పొరేటర్ వాసంతి పాల్గొన్నారు.

## పురుగు మందు సేవించి లారీ డ్రైవర్ ఆత్మహత్య

**కావలి, ఆగస్టు 13 ప్రభాతవార్త** కావలి పట్టణ ఇస్లాంపేట ప్రాంతానికి చెందిన ఎస్.డి.సుభాని (45) మద్యంలో పురుగు మందు కలుపుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం కావలి లారీ యూనియన్ ఆఫీస్ వద్ద మద్యంలో పురుగు మందు కలుపుకొని సేవించాడు. కావలి ఏరియా వైద్యశాలకు తరలించగా మెరుగైన వైద్యం కోసం నెల్లూరు నారాయణ వైద్యశాలలో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కావలి వన్‌టౌన్ మహిళా ఎస్ఐ పి.ఆదిలక్ష్మి తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఉద్యోగ, వివాహ రొట్టెకు డిమాండ్

## ముగిసిన రొట్టెల పండుగ





**నెల్లూరుటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త** నెల్లూరు దర్గామిట్ట బారాషహీద్ దర్గా ఆవరణంలో నిర్వహించే రొట్టెల పండుగ శనివారంతో ముగిసింది. 5రోజుల పాటు పండును నిర్వహించారు. దక్షిత భారత దేశంలోని తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు రొట్టెల పండుగకు తరలిరాగా అందుకు తగ్గట్టు ప్రభుత్వం ఏర్పాటు చేసి విజయంతంగా రొట్టెల పండుగను నిర్వహించారు. గతంలో బారా షహీద్ దర్గాలో ఒక్కరోజు మాత్రమే రొట్టెల పండుగను నిర్వహించేవారు. కాలక్రమేణ ఉత్సవాలు మూడు రోజులకు మారాయి. భక్తుల రాక ఎక్కువ కావడంతో ఐదు రోజుల పాటు పండుగను నిర్వహిస్తున్నారు. షాహద్‌మాలి(12 సమాధులను శుభ్రం చేసి గంధం పూయడం)గంథమహోత్సవం నిర్వహించారు. తహలీల్ పాతేషా, సంప్రదాయ సంగీత కచేరితో ముగింపు కార్యక్రమం జరిగింది. నెల్లూరు నగరంలో 1930వ సంవత్సరం నుంచి రొట్టెల పండుగ నిర్వహించడం సాంప్రదాయంగా వస్తోంది. నెల్లూరు రొట్టెల పండుగకు వచ్చిన భక్తులు స్వర్ణాల చెరువులో రొట్టెలను మార్పు చేసుకోవడం జరిగింది. ఎక్కువగా ఉద్యోగ రొట్టె, వివాహ రొట్టెలకు జనం పోటీ పడ్డారు. నిరుద్యోగ యువత ప్రభుత్వం ఉద్యోగం లభించాలని రొట్టెను వదిలారు. అలాగే వయస్సు వచ్చిన యువకులు వివాహ కావాలని వివాహ రొట్టెను తల్లిదండ్రుల సమక్షంలో అందుకున్నారు. విద్యారొట్టె, సౌభాగ్యరొట్టె, సంతాన రొట్టె, వీసారొట్టె, అభివృద్ధి రొట్టె, వ్యాపారరొట్టె, ఆరోగ్యరొట్టె, గృహరొట్టెలను స్వర్ణాల చెరువులో ఒకరినొకరు మార్పు చేసుకున్నారు. ఆగస్టు 9వ తేది నుంచి 13వ తేది వరకు రొట్టెల పండుగ విజయంతంగా ముగియడంతో ప్రజాప్రతినిధులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నెల్లూరు కార్పొరేషన్, పోలీసుశాఖ, రెవెన్యూ, నీటిపారుదలశాఖ, వక్ఫ్‌బోర్డు అధికారులు విశేషంగా కృషి చేశారు. నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రత్యేక చొరువ తీసుకుని పండుగను విజయంతం చేశారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు, ఎస్పీ విజయరావులు శాఖ పరమైన చర్యలు తీసుకోవడంతో పండుగ ఇబ్బందులు లేకుండా జరిగింది. ఈఏడాది రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్‌మోహర్‌రెడ్డి దర్గా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి 15కోట్లు విడుదల చేయడంతో దర్గా రూపురేకలు మారనున్నాయి.

## మాలకొండకు పోటెత్తిన భక్తులు
### ట్రాఫిక్‌జామ్‌తో అల్లాడిన వాహనదారులు



**వలేటివారిపాలెం ఆగస్టు 14, ప్రభాతవార్త** మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. సుమారు 25వేల మందిదాకా స్వామివారిని దర్శించి పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఒక్క రోజే రూ.14,69,979ల మేర ఆదాయం సమకూరింది. స్వామివారి దర్శనానికి సుమారు 3గంటల సమయం పట్టింది. ఇందులో 5120మంది ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. 719మంది అష్టోత్తర కుంకుమార్చన పూజలు నిర్వహించారు. 34జంటలకు వివాహాలు నిర్వహించారు. 3873మంది తలనీలాలు సమర్పించారు. రూ 5.4లక్షలును అన్నదానానికి విరాళంగా అందచేశారు. దీంతో భక్తులు పలు ఇబ్బందులు పడ్డారు. భక్తుల ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో బాగంగా కోలాటం ప్రదర్శించారు.

**గదులు కొరత:** శుక్రవారం రాత్రికే భక్తులు మాలకొండకు చేరారు. అయితే భక్తులకు సరిపడా ఆలయంలో రూములు వసతి లేదు. ఆలయ పరిధిలో గల 54 బాడుగ గదులు ఉన్నాయి. ఇవి ఏమాత్రం చాలడం లేదు. దీంతో భక్తులు ప్రైవేటు వ్యక్తుల ఇండ్లను ఆశ్రయించారు. ఆలయపరిధిలోని రూముకి 1రోజుకి రూ 210, రూ.500లు అద్దె చెల్లిస్తుండగా ప్రైవేటువ్యక్తులకు సంబందించిన ఒక్కొక్క ఇంటికి రూ.2నుంచి రూ.3వేలకి పైగా అద్దె చెల్లించి రూములు తీసుకున్నారు. అయినా అద్దె గదులు దీంతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు.

**ట్రాఫిక్ జామ్- వాహనదారుల ఇక్కట్లు:** మాలకొండకు కార్లు, ఆటోలు, జీపులు, బైక్‌లు తదితర వాహనాలు సుమారు 5వేలకి పైగా కొండపైకి చేరాయి. వీటికి కొండపైన వాహనపార్కింగు లేదు. వాహనాలను అడ్డదిడ్డంగా ఎక్కడపడితే అక్కడ అడ్డదిడ్డంగా పెట్టారు. దీంతో ట్రాఫిక్ జామ్ అయింది. ఆలయ సిబ్బందితోపాటు పోలీసులు చేతులెత్తేస్తారు. దీంతో ఘాట్‌రోడ్డుకి ఇరువైపుల సుమారు 2కి.మీ దూరంలో వాహనాలును నిలిచిపోయాయి.

**అన్నదానం బేష్:** ఉదయం 10.30గంటల నుంచి సాయంకాలం 5గంటల వరకు ఉచిత అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 20వేలమందికి పైగా భక్తులు అన్నప్రసాదం స్వీకరించినట్లు ఆలయ అధికారి కె.బి శ్రీనివాసరావు తెలిపారు. అయితే ఈ కార్యక్రమంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన వేలమందిని సంతృప్తికరంగా భోజనం చేశారు. దీంతో ఈ విషయంలో సేవకులు సేవలును భక్తులు ప్రశంసించారు. దర్శన క్యూను ఎస్సై సుదర్శన్ ఆధ్వర్యంలో పోలీసులు అదుపు చేశారు.

## విద్యార్థులు చదువుతోపాటూ క్రీడల్లోనూ రాణించాలి



**నెల్లూరు, ఆగస్టు13 ప్రభాతవార్త-విద్య** విద్యార్థులు చదువుతోపాటూ క్రీడల్లో కూడా రాణించాలని జిల్లా కలెక్టర్ కెవిఎన్.చక్రధర్‌బాబు పేర్కొన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్, హర్ గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన జిల్లా క్రీడాపోటీల్లో విజేతలైన వారికి శనివారం నగరంలోని స్థానకి ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిదిగా పాల్గొని విజేతలకు బహుమతులు, సర్టిఫికేట్స్‌ను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు క్రీడలో మానసిక ఉల్లాసం శారీరక దృడత్వం లభిసుందన్నారు. క్రీడల్లో గెలుపోటములు సాధారణమని, ఓడిన వారు రెట్టించిన ఉత్సాహంతో తిరిగి ప్రయత్నించాలన్నారు. క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్ ఉందని, ఉపాది అవకాశాలు కూడా మెండుగా ఉన్నాయన్నారు. ప్రధాని మోదీ పిలుపుమేరకు ఆజాదీకా అమృత్ మహోత్సవాల్లో దేశప్రజలందరూ బాగస్వాములు కావాలన్నారు. దేశపౌరులు అందరూ జాతీయజెండాను వారి ఇండ్లపై ఎగురవేసి దేశ ఐక్యతనను చాటిచెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో నుడా విసీ నందన్ ఓబులేసు, డ్వామా పిడీ సాంబశివారెడ్డి, జిల్లా వైద్య అధికారి పెంచలయ్య, డిఎస్‌డిఓ చీఫ్‌కోచ్ యతిరాజ్, క్రీడా కోచ్‌లు, పిఈటీలు తదితరులు పాల్గొన్నారు.

## దర్గాను సందర్శించిన వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరుటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త** రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు శనివారం బారాషాహీద్ దర్గాను సందర్శించారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి-ప్రశాంతిరెడ్డిలకు వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు. రొట్టెల పండుగ సంధర్భంగా బారా షాహిద్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం స్వర్ణాల చెరువులో వేమిరెడ్డి దంపతులు రొట్టెలు పట్టారు. ఈకార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పోట్లూరు స్రవంతిజయవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ జాతీయ జెండాతో శ్రీచైతన్య విద్యార్థుల ర్యాలీ

**పొదలకూరు ఆగస్టు 13 ప్రభాతవార్త** ఆజాది కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా హర్‌గర్‌తిరంగా అంటు నినాదాలతో పొదలకూరు పట్టణంలోని శ్రీ చైతన్య విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. 2 వేల అడుగుల జాతీయ జెండాతో చైతన్య పాఠశాల నుండి ఈ ర్యాలీ ప్రారంభమై సంగం రోడ్డ కూడలి వరకు సాగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులు తహసిల్దారు ఐఎస్ ప్రసాద్, ఎంపిడిఓ నగేష్‌కుమారి, సిఐ సంగమేశ్వరరావు, ఎస్ఐ కరిముల్లా పాల్గొన్నారు. ఈ సందర్బంగా విద్యార్ధులు భారత్‌మాతాకి జై అంటు నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిఫల్ హర్షవర్దన్‌రెడ్డి, డీన్ హాజరత్‌బాబు, ఎఒ కిరణ్‌నాయుడు, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్దుల పాల్గొన్నారు.

# పాతకక్షలతో మామిడిచెట్లు నరికివేత

**అనుమసముద్రంపేట, ఆగస్ట్13, ప్రభాతవార్త:** ఏఎస్‌పేట మండలం పెద్దబ్బీపురం లో ఇమ్మిడిశెట్టి వెంగయ్య అనే రైతుకు చెందిన రెండు ఎకరాల పొలంలో గుర్తుతెలియని వ్యక్తులు 95మామిడిచెట్లను నరికివేసి రెండుబోర్లు, మోటారుపైపులను శుక్రవారం ధ్వంసం చేశారు. శనివారం బాధితుల ఫిర్యాదుతో సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. బాధితుడు వెంగయ్య తెలిపిన వివరాల మేరకు తన భూమిలో గత మూడేళ్ళుగా మామిడిచెట్లను సాగుచేసుకుంటున్నాననితాను శుక్రవారం రాత్రి బంధువుల వివాహానికి వెళ్ళానని మరుసటిరోజు పొలానికి వెళ్ళి చూసేసరికి నరికివేసిన మామిడిచెట్లు, ధ్వంసమైన బోర్లు దర్శనమిచ్చాయన్నారు. కష్టపడి సాగుచేసిన మామిడిచెట్లు కాపుకు వచ్చే సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇలా చేయడంతో బాధిత రైతు కన్నీరుమున్నీరుగా విలపించాడు. ఈఘటనకు సంబంధించి గ్రామంలో ఉన్న తమ ప్రత్యర్థులు ఈ ఘతుకానికి పాల్పడి ఉంటారని అనుమానం వ్యక్తం చేశాడు. గతంలో పెద్దబ్బీపురం ప్రత్యేక అధికారుల పాలనలో



పంచాయతీ నిధులు దుర్వినియోగం పై తాము అధికారులకు ఫిర్యాదు చేశామని దాంతో విచారణ చేపట్టిన అధికారులు సొమ్మును రికవరీ చేయాలని ఆదేశాలు జారీ చేశారని అలాగే శుక్రవారం సచివాలయంలో జరిగిన పంచాయతీ సమావేశంలో గ్రామంలో విద్యుత్ స్థంభాలను మంజూరు చేయాలని తాము డిమాండ్ చేశామని ఆసందర్భంలోనే వాగ్వివాదం చోటుచేసుకుందని బాధితరైతు వెంగయ్య కుమారుడు మాధవరావ్ తెలిపాడు. ఈరెండు సంఘటనలు ప్రత్యర్థులు మనసులో పెట్టుకొని కక్షకట్టి తమ పొలంలోని మామిడిచెట్లను తాము లేని సమయం చూసి నరికివేసి, బోర్లు, మోటర్లు , పైపులను ధ్వంసం చేసి ఉంటారని ఆరోపించాడు. పూర్తిస్థాయిలో విచారణ జరిపి న్యాయం చేయాలని ఆయన కోరాడు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఆత్మకూరు డియస్పీ కె.వెంకటేశ్వరరావ్, సిఐ జి.వేణుగోపాల్‌రెడ్డిలు గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా 144సెక్షన్ అమలు పరచి పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని ఎస్ఐ సుభాని ని ఆదేశించడంతో గ్రామంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు.

## మెప్మా ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ




**నెల్లూరుటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త** మెప్మా ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం విజయవంతం చేయాలని మెప్మా సిబ్బంది, సంఘ బంధం సభ్యులు పీడీ డాక్టర్ డి.రవీంద్ర ఆదవ్వర్యంలో నెల్లూరు నగరంలోని ర్యాలీ నిర్వహించారు. మెప్మా కార్యాలయం నుంచి గాంధీబొమ్మ వరకు సాగిన ర్యాలీలో పీడీ రవీంద్ర మాట్లాడుతూ ప్రతి ఇంట జాతీయ జెండా ఎగిరేలాగా ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు.

సచివాలయల ద్వారా అందజేస్తున్న జాతీయ జెండాలు ప్రతి ఇంటికిపై ఎగిరేలా వాలంటీర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో టిఎల్ఎఫ్ అధ్యక్షులు శాంతి, మాధవి, ఐబి అంకయ్య, ఎల్.హెచ్.సుధాకర్, బి.ఎల్ , సురేంద్ర, సిఎంఎం కాంతయ్య, జరీనా, సిఓలు, సిఎల్ఆర్‌పిలు, సంఘాల లీడర్లు, సభ్యులు పాల్గొన్నారు.

# పక్కాగా స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు

**నెల్లూరు కలెక్టరేట్ ఆగస్టు 13 ప్రభాతవార్త** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పక్కాగా పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు సంబందిత అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగే నెల్లూరు పోలీసు పరేడ్ గ్రౌండ్‌ను ఆయన పరిశీలించారు. అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించిన ఆయన ఈసందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 15న ఇంచార్జ్ మంత్రి అంబటి రాంబాబు జాతీయ పతాకం ఎగురవేసి పోలీసు వందనం స్వీకరిస్తారన్నారు. ఇందుకు అవసరమయిన ఏర్పాట్లు పక్కాగా పూర్తి చెయ్యాలని ప్రోటోకాల్ అమలలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వేడుకలకు హాజరయ్యే పిల్లలు, ప్రజలకు అవసరమయిన త్రాగునీరు తదితర ఏర్పాట్లను చెయ్యలన్న కలెక్టర్ దేశ భక్తి జాతీయ సమైఖ్యత పెంపొందించేలా విద్యార్దులతో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చెయ్యాలన్నారు. అలాగే ప్రభుత్వ, సంక్షేమ పథకాలు ప్రతిబించేలా శకటాలతోపాటు స్టాల్స్ ఏర్పాటు చెయ్యాలని సూచించారు. జేసి



కూర్మనాథ్, కమీషనర్ హరిత, ఏఎస్‌పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**త్యాగదనుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి**

స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన మహనీయ్యులు, త్యాగధనుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాలు చేశారన్నారు. ప్రతిఒక్కరూ వారి పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని ముందడుగు వెయ్యాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం నుండి 15వ తేది వరకు హర్ ఘర్ తిరంగ్ నిర్వహించడం జరుగుతుందన్న ఆయన ఇందులో భాగంగా ప్రతి ఇంటా జాతీయ పతాకాన్ని ఎగుర వెయ్యాలన్నారు. సవరించిన నేషనల్ ఫ్లాగ్



కోడ్ ప్రకారం రాత్రి పూటకూడా జెండా ఎగురవెయ్యవచ్చన కలెక్టర్ జాతీయ జెండాను తమ ఇంటి ఆస్తిగా భావించాలన్నారు. జిల్లా ప్రజలందరికి ఈసందర్భంగా ఆయన ముందుస్తు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మోపూరు శ్రీ చైతన్య విద్యార్థులు ర్యాలీ

**అల్లూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త** మోపూరు శ్రీ చైతన్య విద్యార్థులు ఆజాదికా అమృత మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం కళాశాల ఆవరణం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఇవో నాగేశ్వరరావు విద్యార్థులతో కలిసి కరస్పాండెంట్ శివకుమార్, డైరెక్టర్ ఖాజారంతుల్లా జాతీయ జెండాలు చేతబూని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇవో నాగేశ్వరరావు మాట్లాడుతూ శ్రీ చైతన్య మోపూరు విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో ఉన్నత చదువులు అభ్యసిస్తున్నారని తెలిపారు. దేశభక్తిని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు. ప్రతి ఇంట 14,15 తేదిలలో జాతీయ జెండాను విద్యార్థులు ఎగురవేయాలని ఆయన తెలిపారు.

## ఆజాదికా అమృత మహోత్సవంలో అంబేద్కర్‌కి నివాళి



**అల్లూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త** ఆజాదికా అమృత మహోత్సవంలో భాగంగా అల్లూరు బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి శనివారం బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి సాల్మన్‌రాజు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆజాదికా అమృత మహోత్సవంలో ప్రతి ఒక్కరు పాల్గొని దేశభక్తిని పెంపొందించుకోవాలని తెలిపారు. 14,15 తేదిలలో ప్రతి ఇంట జాతీయ జెండాలు ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతల ఏడుకొండలు, ఎస్.శేషారెడ్డి, యం.విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను కులం పేరుతో దూషిస్తే కేసు నమోదు చేయాలి

**ఉలవపాడు రూరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త** రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీ కులస్తులను ఎవరైనా కులం పేరుతో దూషిస్తే కేసు నమోదు చేయాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కాలంలో నాయిబ్రాహ్మన కులమునకు చెందిన వారిని ఎవరైనా కులం పేరుతో దూషిస్తే కేసు నమోదు అయ్యే విధంగా ప్రభుత్వం జీవో జారీ చేయడం జరిగింది. అదే విధంగా మిగతా బీసీ కులాలను కూడా అదే చ్టం వర్తించే విధంగా ప్రభుత్వం వెంటనే జీవో జారీ చేయాలని కోరారు. గ్రామాలలో నేటికి కూడా బీసీ కులానికి చెందిన వ్యక్తులను కులం పేరుతో హేళన చేయడం జరుగుతుంది. నూటికి 53శాతం ఉన్నటువంటి బీసీలు ఆత్మగౌరవంతో జీవించాలంటే బీసీ కులస్తులను ఎవరు కులం పేరుతో దూషించిన కేసు నమోదయ్యే విధంగా చట్టం తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## వివాహానికి హాజరైన ఇంటూరి నాగేశ్వరరావు



**ఉలవపాడు రూరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త** ఉలవపాడు మండలం కరేడు పంచాయతీ చైతన్యనగర్‌లో గొల్లపోతు నాగరాజు, గోవిందమ్మ కుమారుడు పార్ధసారధి, పావని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఇంటూరి నాగేశ్వరరావు ఆశీర్వదించారు కరేడు గ్రామ టీడీపీ అధ్యక్షులు కన్నా ప్రసాదు, స్థానిక నాయకులు పోలుబోయిన శ్రీనివాసులు, మెట్టా శ్రీనివాసరెడ్డి, బంగారు రెడ్డి, పెల్లేటి హరిబాబు, మక్కే మహేష్, కొల్లి వెంకటరమణ, మల్లవరపు శ్రీనివాసులు, కరేటి కోటేశ్వరరావు, సింహాద్రి, తిరుపతిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో హర్‌గర్ తిరంగా ఉత్సవాలు



వలేటివారిపాలెం ఆగస్టు 13, ప్రభాతవార్త దేశప్రజల్లో జాతీయబావం పెంపొందించాలని వలేటివారిపాలెం జెడ్పీటీసీ ఇంటూరి భారతి అన్నారు.ఇందులో బాగంగా ప్రతి ఇంటా జాతీయజెండా రెపరెపలాడాలని ఆమె సూచించారు.శనివారం శ్రీరామలింగేశ్వరసా ్వమి దేవాలయంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హర్‌గర్ తిరంగా ఆజాద్‌కా అమృత మహోత్సవాల కార్యక్రమాని ్న ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.వలేటివారిపాలెం,చుండి, ఉప్పలపాడు గ్రామాల సర్పంచ్‌లు ఎస్.శ్రీలత, సతీష్, వింజం వెంకటేశ్వర్లు,ఎంపీటీసీ యానాదయ్య తదితరులుతో కలిసి ఆలయ ప్రాంగణంలో త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ దేశసమైక్యతలో బాగంగా ప్రతిఒక్కరూ జాతాయవాదాన్ని అలవరచు కోవాలన్నారు.ఈ విషయంలో ఆలయ అధికారి శ్రీనివాస్ కార్యదక్షత ప్రశంసనీయమన్నారు.ఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ కే ంద్రరాష్ట్రప్రభుత్వాల ఆదేశాల మేరకు హర్‌గర్ తిరంగా మహోత్సవాలను ఈ నెల 15వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆలయాభివృద్ధికి పెద్దల సహకారంతో శక్తివంచనలేకుండా కృషిచేయనున్నట్లు తెలిపారు. ఇందుకు సహకరించాల్సి ందిగా విజ్ఞప్తిచేశారు.కార్యక్రమానంతరం ప్రజాప్రతినిధులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేత ఇంటూరి హరిబాబు,వలేటి మాల్యాద్రి,మాజీ జెడ్పీటీసీ కూచిపూడి విజయకుమార్, అంజయ్య, లక్ష్మయ్య తదితరులు హాజరయ్యారు.

## మాలకొండలో మాజీ ఎమ్మెల్యే,ఇంటూరి



**వలేటివారిపాలెం ఆగస్టు 13, ప్రభాతవార్త** సుప్రసిద్ధ శ్రీమాల్యాద్రి లక్ష్మినరసింహ స్వామివారిని శనివారం ఒంగోలు మాజీ ఎమ్మెల్యే తెదేపా రా ష్ట్రనేత దామచర్ల జనార్ధన్, కందుకూరు నియోజవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావులు దర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గోశాలను సందర్శించి గోమాతకు పూజాకార్యక్రమాలు చేశారు. ఈకార్యక్రమంలో తెదేపానేతలు మాదాల లక్ష్మినరసింహం, వలేటి నరసింహం ,హర్ష, షేక్ సలాంతోపాటు పలువురు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఇంటూరి



**వలేటివారిపాలెం ఆగస్టు 13, ప్రభాతవార్త** వలేటివారిపాలెం మండలంలోని కూనిపాలెంకు చెందిన నవులూరి చెంగలరావు మహలక్ష్మిల కుమా రుడు దిలీప్‌కుమార్ వివాహసందర్భంగా నూతన దంపతులు దిలీప్‌కుమార్ మాధురిలను కందుకూరు తెదేపా ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆశీర్వదించారు.సర్పంచ్ రాజా, పార్టీ అధ్యక్షుడు లక్ష్మినరసింహం, తాటికొండ రమణయ ్య, చెంచునాయుడుతదితరులు ఉన్నారు. అదేవిధంగా శింగమనేనిపల్లె నివాసి కట్టా ఎర్రయ్యతిరుపతమ్మ కుమారుడు ఏసునాధం వెంకటవిజయదుర్గల వివాహానికి హాజరై నూతనవధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నేతలు గోచిపాతల మోషే, కసుకుర్తి నవరత్నం, గౌడపేరు ప్రసాద్, పలువురు పాల్గొన్నారు.

## దేశభక్తిని పెంపొందించుకోవాలి

**కావలి రూరల్, ఆగస్టు 13 ప్రభాతవార్త** దేశం కోసం అశువులు బాసిన ఎందరో త్యాగధనుల ఆశయాలు కొనసాగిస్తూ, దేశభక్తిని పెంపొందించుకోవాలని డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి తెలిపారు.కావలి శాఖా గ్రంధాలయంలో ఆజాదికా అమృత మహోత్సవంలో భాగంగా శనివారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని గ్రంధాలయ అధికారిణి ఎస్.సునీత ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు యం.మాలకొండారెడ్డి, నలంద పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎస్.కె.ఫరీదా, అరుణ తులసి, గ్రంధాలయ ఉద్యోగి పి.సుధాకర్, విద్యార్థులు, చదువరులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఎంపిడిఒని సన్మానించిన ఎమ్మెల్యే



**సంగం ఆగష్టు 13 ప్రభాతవార్త** సంగం మండలం ఎంపిడిఒ సుజాతమ్మకు పదోన్నత లభించిన సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి , జడ్‌పిటిసి రావుల లక్ష్మీ ,నాయకులు మండల పార్టీ కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, కంఠాబత్తి నరఘునాదరెడ్డి తదితరులు ఆమెను శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు మండలానికి వచ్చి కొద్ది కాలం అయిన ప్రజలందరితో మమేకమై పనిచేసి మంచి అధికారిణి సుజాతమ్మ అని ఆయన అభినందించారు.ఆమె ప్రకాశం జిల్లా ఏపిడిఒగా వెళ్లడం శుభపరిణామమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి అప్పాజి ,సొసైటీ చైర్మన్ పందిళ్లపల్లి శివకుమార్‌రెడ్డి, వైసిపినాయకులు ఆనం ప్రసాద్‌రెడ్డి,సూరా శ్రీనివాసులురెడ్డి,పలువురు నాయకు లు,సచివాలయ సిబ్బంది,వాలింటర్లు ఉన్నారు.

## భారతీయ యువమోర్చా హర్‌ఘర్ తిరంగ



**జలదంకి,ఆగస్టు13,ప్రభాతవార్త:** జలదంకి మండలం 9మైలు అంబేత్కర్ విగ్రహం వద్ద శనివారం బారతీయ యువమోర్చా ఆద్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం చేపట్టారు.ఈసందర్భంగా మండల యువమోర్చా అద్యక్షుడు వంటేరు.రాకేష్‌రెడ్డి ఆద్వర్యంలో పిల్లలు చేత త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించారు.భారత్ మాతాకీజై అంటూ నినాదాలు చేశారు.జాతీయ జండాలు పంపిణీచేవాశారు.స్వాతంత్ర్య సమరయోధులగూర్చి వారికి వివరించారు కార్యక్రమంలో యువమోర్చా కార్యవర్గసభ్యుడు తంగళ్ళపల్లి.లక్షణ్,సంఘ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు



**కొడవలూరు ఆగష్టు 13 ప్రభాతవార్త:** కొడవలూరు మండలంలోని నార్త్‌రాజుపాలెం గ్రామ పంచాయితీ మాజీ వార్డు మెంబరు జాలాది రామూర్తి కుమార్తె లీలావతి వివాహ వేడుకను పఠనంలోని నెల్లూరు టూరిజం నందు శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, కొడవలూరు మండల కన్వీనర్ గంధం వెంకటశెషయ్య, స్థానిక వైసీపి నాయకుడు కరిముల్లా హాజరు అయినారు. ఈ సందర్భంగా వారు వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు స్థానిక నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## పక్కాగృహ నిర్మాణాలకు శంకుస్థాపన



**సంగం ఆగష్టు 13 ప్రభాతవార్తసంగం** మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలో పిఎంఎఐ కిందభీమతాటి పెంచలమ్మ అనే మహిళ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లుగ్రామ కార్యదర్శి అరుణ తెలిపారు. ఈకార ్యక్రమంలో హౌసింగ్ ఏఇ ఖరిముల్లాఆదేశా ను సారం చేసినట్లు ఆమె చెప్పారు. లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్లనిర్మాణాలు చేసుకోవాలని ఆమె సూచించారు.

## మాధవ్ ని వెంటనే బర్తరఫ్ చెయాలి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి



**కొడవలూరు ఆగష్టు 13 ప్రభాతవార్త:** గోరంట్ల మాధవ్ నోరు అదుపులో పెట్టుకో లేకుంటే నాలుక మీద వాతలు పెడుతాం అని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. కొడవలూరు మండలం, నార్త్‌రాజుపాలెంలోని పి.ఎస్.ఆర్ కాళ్యాణ మండపం నందు స్థానిక మండలం సంబంధించిన తెలుగుదేశం పార్టీ మండల నాయకులతో, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలతో, బూత్ కన్వీనర్లతో, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అధ్వర్యంలో జిల్లా అధికార ప్రతినిధి చెముకుల క్రిష్ణ చైతన్య సారధ్యంలో శనివారం పార్టీ సమీక్ష సమావేశమును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి హాజరు అయినారు. ఈ కార్యక్రమంలో పోలంరెడ్డి దినేష్‌రెడ్డి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతున్న, విషయం ఎంపి మాధవ్ డర్టి పిక్చర్ చేసిన చెత్త పనికి సిగ్గు పడాలసింది పోయి నారా చంద్రబాబు నాయుడును, నారా లోకేష్‌ను, మీడియా ప్రతినిధులను తిటడం ఎంత వరకు మాధవ్ అసహనానికి నిదర్శనం అని తెలిపారు. అనవసరంగా లోకేష్,చంద్రబాబును తిట్టి పబ్బం గడపాలని చూస్తే వూరుకోము అని హెచ్చరించారు. వైసీపి పార్టీ కులాల మధ్య చిచ్చు పెట్టే కార్యక్రమం మొదలు పెట్టారు అని తెలిపారు. మండల పార్టీ అధ్య క్షుడు కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి, కరకాటి మల్లికార్జున్, చెక్కా మధన్‌మోహన్, నాశ్యం ప్రసాద్ మండల స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ర్యాలీ




**సైదాపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సైదాపురంలో శనివారం విద్యార్థినీ విద్యార్థులతో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలతో స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు, దేశభక్తి పాటలతో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్, ఏపీవో మురళీ, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు శానం దంపతులు బీరువా వితరణ

**కావలి రూరల్, ఆగస్టు 13 ప్రభాతవార్త** కావలి 18వ వార్డులో నివసిస్తున్న కొమరగిరి వసంతరావు కుమారుడు వివాహ మహోత్సవం సందర్భంగా శనివారం శానం కృష్ణ, ప్రణీత దంపతులు నూతన వధూవరులను ఆశీర్వదించి బీరువాను వితరణ చేసి కొత్త బట్టలకు అందజేశారు. శానం కృష్ణ దంపతులు 18వ వార్డులో ప్రజలకు ఏ కష్టం వచ్చినా మేమున్నామంటూ ఎన్నో కుటుంబాలకు తమ సహాయ సహకారాలు అందిస్తున్నారు. అలాగే ఎవరి ఇంట్లో పెళ్ళిళ్లు కానీ, శుభ, అశుభ కార్యాలు జరిగినా శానం దంపతులు సాయం చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. శానం దంపతులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా 18వ వార్డులో జరిగే పేదల వివాహాల వారందరూ మా కుటుంబ సభ్యులుగా భావించి తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. మా జీవితాంతం 18వ వార్డు ప్రజలకు సేవలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం నూతన వధూవరులు శానం కృష్ణ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కావలి షోలాపూర్ జువెలరీ అధినేత వెంకటేశ్వర్లు అస్తమయం

**కావలి, ఆగస్టు 13 ప్రభాతవార్త** కావలి పట్టణం విష్ణాలయం వీధిలోని షోలాపూర్ జువెలరీ షాపు అధినేత చేగు వెంకటేశ్వర్లు(62) శనివారం హఠాన్మరణం చెందారు. కావలి వాసవీ వాకర్ గ్రూప్ సభ్యులు, విశ్రాంత హెల్త్ ఉద్యోగి చేగు వెంకటేశ్వర్లు అస్తమయంతో బంగారు, కుదవ వ్యాపారస్తులు ఆందోళన చెందారు. ఆయన అంత్యక్రియలు సాయంత్రం 4 గంటలకు జరిగింది. అప్పటి దాకా బంగారు, కుదవ వ్యాపారస్తులు షాపులు మూసివేసి సంతాపం వ్యక్తం చేశారు చేగు మృతదేహాన్ని బిజెపి రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, కందుకూరి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ కందుకూరి వెంకట సత్యనారాయణ సందర్శించి నివాళులర్పిం చారు .కావలి బంగారు షాపుల అసోసియేషన్ అధ్యక్షులు నల్లూరు వెంకట రమేష్, కుదవ వ్యాపార సంఘం అధ్యక్షులు కనమర్లపూడి వెంకట నారాయణ, బంగారు,కుదవ వ్యాపారస్తులు చేగు మృతదేహాన్ని ఆయన నివాసంలో సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల్ని ఓదార్చారు. కావలి పట్టణంలోని వాకింగ్ బ్యాచ్ యవ వ్యాపారనేతలు చేగు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుమారుడు యువ వ్యాపారవేత్త చేగు దేవిప్రసాద్‌ను పరామర్శించి ఓదార్చారు.

## ఇంటింటా మువ్వన్నె జెండా రెపరెపలు

**చేజర్ల,ఆగస్ట్13,ప్రభాతవార్త:** ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పలు పాఠశాలల్లో , ప్రభుత్వ కార్యాలయాల్లో , ఇళ్ళపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా గ్రామాల్లోని ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకున్నారు. స్వతంత్రం కోసం పోరాడిన యోధులను స్మరించుకునేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. అయితే ప్రస్తుతం వస్తున్న పిల్లలకు జాతీయనాయకుల పేర్లు చాలా వరకు తెలియడం లేదు. భవిష్యత్ తరాలకు పోరాట యోధుల గురించి తెలియజేయాలని పేర్కొంటున్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వ పథకాలకు వారి పేర్లతో పెడితే బాగుండేదని పలువురు చర్చించుకుంటున్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ పార్టీ , ఆ ముఖ్యమంత్రి పేరునో పథకాలకు జోడిస్తున్నారే తప్ప వాస్తవంగా స్వాతంత్ర యోధుల పేర్లను ఎక్కడా చూపడం లేదు. చరిత్ర గురించి తెలుసుకునేందుకు భావితరాల విద్యార్థులకు అవకాశం లేకుండా పోతోందని చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ పెద్దలు, అధికారులు స్పందించి జాతీయ నాయకుల పేర్లను ప్రభుత్వ పథకాలకు పెడితే కొంతవరకు చరిత్రను తెలుసుకునే వీలుంటుందని వారి అభిప్రాయం.

## మహనీయుల త్యాగాలను నేటి తరం గుర్తించాలి



సైదాపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త: భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు ఎందరో మహనీయులు త్యాగాలు చేశారని నేటి తరం యువత గుర్తించి వారి అడుగు జాడల్లో నడవాలని సైదాపురం ఎస్ఐ ఉమాశంకర్ తెలిపారు. మండల పరిధిలోని ఊటుకూరు గ్రామంలో ఉన్న గెలాక్సీ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ఐ ఉమాశంకర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం 75 సంవత్సరాలు అయిన సందర్భంగా దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదేశాలనునుసరించి ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ నిర్వహించి త్రివర్ణ పతాకాన్ని ప్రతి భారతీయుడు ఎగురవేసి దేశ సమైక్యతను చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ షేక్ హుస్సేన్, ప్రిన్సిపాల్ ప్రవీణ్, దినేష్, షేక్ మహమ్మద్‌గౌస్, ఎన్.రాజశేఖర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాలు పంపిణీ



సైదాపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త: మండల కేంద్రమైన సైదాపురంలోని సచివాలయ కార్యాలయంలో జెడ్పిటిసి సభ్యులు చిత్తలూరు పోలయ్య జాతీయ జెండాలను వలంటీర్లకు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశ సమైక్యతను ప్రతి భారతీయుడు చాటుకోవాలని పిలుపునిచ్చారు.

## కొమ్మిపాడులో బాదుడే బాదుడు



**సైదాపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొమ్మిపాడు గ్రామంలో మండల టిడిపి అధ్యక్షుడు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులు శనివారం బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలను, కొవ్వొత్తులను పంపిణీ చేశారు. అనంతరం మోహన్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేనని విధంగా అధికంగా పెరిగిన పెట్రోలు, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్య ప్రజలు బతకడం కష్టతరంగా మారిందన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ వేడుకొన్న జగన్మోహన్‌రెడ్డి నమ్మి ఓట్లు వేసిన ప్రజలను మోసం చేశారని, రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొండూరు సుబ్రహ్మణ్యంరాజు, ఎన్.వెంకటేశ్వర్లురెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, కృష్ణంరాజు, భాస్కర్‌రెడ్డి, పద్దాల కిరణ్, రాజేష్, వెంకటరమణ, దయాకర్‌రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోగా శివకుమార్



**సైదాపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త:** స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతన ఎంపీడీవోగా పురుషోత్తం శివకుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న వాణిని తిరుపతి జిల్లా గూడూరు డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా పదోన్నతిపై వెళ్లడంతో ఏవోగా విధులు నిర్వర్తిస్తున్న తనను ఎంపీడీవో ఎఫ్ఏసీగా ప్రభుత్వం నియమించడం జరిగిందని తెలిపారు. దీంతో ఆయన నూతన ఎంపీడీవోగా పూర్తి బాధ్యతలు స్వీకరించారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని తెలిపారు.

## ఆకట్టుకున్న ర్యాలీ



**కోవూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త :** భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రతిపాదించిన ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా శనివారం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు త్రివర్ణ పతాకం చేబూని ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యానికి 75 సంవత్సరాలు నిండిన సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను పోరాటస్ఫూర్తిని మనం గుర్తించుకుని వారి ఆశయాల బాటలో విద్యార్థులు ప్రయాణించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సందీప్‌కుమార్, కళాశాల అడ్మిషన్స్ డీన్ టీఎన్ఎల్ఎన్ కుమార్, కళాశాల ఏవో పి. సురేష్, కళాశాల పీవో వై. దినకర్‌లు పలు సూచనలు చేశారు. ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ వై. మురళీకృష్ణ పర్యవేక్షించారు.

## ఆకట్టుకున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ర్యాలీ

**కోవూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త :** ఆజాతీ కా అమృత్ వమోత్సవ్ కార్యక్రమంలో భాగంగా శనివారం కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు, జేబీఆర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సంయుక్తంగా త్రివర్ణ పతాకాలు, 100 అడుగుల జాతీయ జెండాను చేబూని వివిధ స్వాతంత్ర్య సమరయోధుల వేషాలతో కోవూరు పురవీధుల్లో శనివారం ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపధ్యాయులు తిరుపాలు, నరసింహమూర్తిలు మాట్లాడుతూ నేటి యువత స్వాతంత్ర్య సమపార్జనకు కృషి చేసిన మహనీయులను మననం చేసుకోవాలని పిలుపునిచ్చారు. దీంతో పాటు ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి దేశభక్తి కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం స్థానిక తాలూకా కార్యలయ ప్రాంగణం నుంచి బయలుదేరిన ఈ భారీ ర్యాలీ కోవూరు ప్రధాన రహదారుల్లో ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ ర్యాలీలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## ఘనంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవం ప్రతిజ్ఞ




**కోవూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త :** కోవూరులోని కోనమ్మతోటలో ఉన్న న్యూ లిటిల్ ఫ్లవర్ ఆంగ్ల పాఠశాలలో శనివారం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా కళాశాల కరస్పాండెంట్ పి. నందకిషోర్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని ఆ దిశగా ముందుకు సాగాలన్నారు. స్వాతంత్ర్య సమపార్జనలో కృషి చేసిన మహనీయులను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు , విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

## ఎస్టీ బాలికల గురుకుల పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన



**ఉలవపాడు రూరల్,ఆగస్టు13,ప్రభాతవార్త** శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి చొరవ తీసుకుని ఎస్టీ బాలికల గురుకుల పాఠశాలను ఉలవపాడుమండలానికి మంజూరు చేయించారు.3కోట్లా 6లక్షల రూపాయలను ప్రభుత్వం నిధులు కేటాయించింది.దీంతోకరేడు వద్ద పాఠశాల నిర్మాణానికి అధికారులు పూనుకున్నారు.శనివారం శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి చేతుల మీదుగా భవన నిరా్మణానికి భూమిపూజ జరిగింది.అధికారులు,గ్రామస్తుల సమక్షంలో భూమిపూజజరిపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి మాట్లాడుతూ గురుకుల పాఠశాలకు ఎంతో చరిత్ర ఉందన్నారు.ఎస్టీల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వారిలో చదువును రాణిచేందుకు ప్రత్యేకంగా ఈ గురుకుల పాఠశాలనుఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.కరేడు పంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురంలో ఏకలవ్యా గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలను అదునాతన సదుపాయాలతో నిర్మాణం చేపడతామని చెప్పారు.ప్రిన్సిపాల్‌సిహెచ్ ప్రభాకర్‌రావు,ఎంపిడివో ఎల్.చెంచమ్మ,ఎంపీపీ,జడ్పీటీసీ సభ్యులు,స్థానిక సర్పంచ్‌తో పాటు పలువురు హాజరైయ్యారు.

## ఆజాదీకా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు




**కందుకూరు టౌన్,ఆగస్టు13,ప్రభాతవార్త** కందుకూరు పట్టణంలో శనివారం పలు విద్యాసంస్థల విద్యార్థులు జాతీయ జెండాలతో ప్రదర్శన నిర్వహించారు.ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా కోటారెడ్డిన గర్‌లోని చైతన్యా టెక్నో స్కూల్ విద్యార్థులు భారీ ర్యాలీనిర్వహించారు.విద్యార్థినీ విద్యార్థులు జాతీయ జెండాను చేతబట్టి ప్రదర్శన చేశారు.జాతీయ గీతాలతో రా్యలీనిర్వహించారు.స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.ప్రిన్సిపాల్ జోసఫ్‌తన్వీ మాట్లాడుతూ దేశభక్తుల దినోత్సవం యావత్ భారత్‌దేశం జరుపుకుటుందన్నారు.విద్యార్థుల్లో జాతీయ భావన ఉండేందుకు ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమం అనంతరం స్కూల్లో డ్రాయింగ్,వ్యాసరచన,దేశభక్తి గీతాల పోటీలను నిర్వహించారు.ఈ ర్యాలీలో ప్రిన్సిపాల్‌తో పాటు శ్రీకాంత్,అనీల్, జి.శ్రీనివాసు లు, జి.బ్రహ్మ య్య,సురేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కావలి షోలాపూర్ జువెలరీ అధినేత వెంకటేశ్వర్లు అస్తమయం



**కావలి, ఆగస్టు 13 ప్రభాతవార్త** కావలి పట్టణం విష్ణాలయం వీధిలోని షోలాపూర్ జువెలరీ షాపు అధినేత చేగు వెంకటేశ్వర్లు(62) శనివారం హఠాన్మరణం చెందారు. కావలి వాసవీ వాకర్ గ్రూప్ సభ్యులు, విశ్రాంత హెల్త్ ఉద్యోగి చేగు వెంకటేశ్వర్లు అస్తమయంతో బంగారు, కుదవ వ్యాపారస్తులు ఆందోళన చెందారు. ఆయన అంత్యక్రియలు సాయంత్రం 4 గంటలకు జరిగింది. అప్పటి దాకా బంగారు, కుదువ వ్యాపారస్తులు షాపులు మూసివేసి సంతాపం వ్యక్తం చేశారు చేగు మృతదేహాన్ని బిజెపి రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, కందుకూరి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ కందుకూరి వెంకట సత్యనారాయణ సందర్శించి నివాళులర్పించారు.కావలి బంగారు షాపుల అసోసియేషన్ అధ్యక్షులు నల్లూరు వెంకట రమేష్, కుదవ వ్యాపార సంఘం అధ్యక్షులు కనమర్లపూడి వెంకట నారాయణ, బంగారు,కుదవ వ్యాపారస్తులు చేగు మృతదేహాన్ని ఆయన నివాసంలో సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల్ని ఓదార్చారు. కావలి పట్టణంలోని వాకింగ్ బ్యాచ్ యవ వ్యాపారనేతలు చేగు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుమారుడు యువవ్యాపారవేత్త చేగు దేవిప్రసాద్‌ను పరామర్శించి ఓదార్చారు.

## పార్టీశ్రేణులు కష్టపడి టిడిపిని గెలిపించాలి



**కందుకూరు టౌన్,ఆగస్టు13,ప్రభాతవార్త** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి పార్టీ శ్రేణులు శక్తివంతం లేకుండా కృషి చేయాలని మాజీశాసనసభ్యులు,రాష్ట్ర పార్టీ నిర్వహకులు దామచర్ల జనార్ధన్ అన్నారు.శనివారం సాయంత్రం టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు కార్యాలయానికి ఆయన వచ్చారు.ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు ఆయనకు ఘనస్వాగతంపలికారు.పార్టీ నాయకులు,కార్యకర్తలను నాగేశ్వరరావు జనార్ధన్‌కు పరిచయం చేశారు.శాలువాతో ఆయననుసత్కరించారు.తదనంతరం స్థానిక పార్టీ నేతలతో దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం గాలి వీస్తున్నట్లు చెప్పారు.కందుకూరులో ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి పార్టీని గెలిపించాల్సిన బాధ్యతఅందరికీ ఉందన్నారు.ఇందుకోసం ఇప్పటి నుంచే అందరూ గెలుపుకోసం ప్రణాళిక రూపొందించుకుని పనిచేస్తేవిజయం తథ్యమని అయన పేర్కొన్నారు.ఈ ప్రాంత పార్టీ సమస్యలతో పాటు అధికార పార్టీ నుంచి ఎదురవుతున్న ఇబ్బందుల గురించి ఇంటూరి నాగేశ్వరరావు దామచర్ల దృష్టికి తీసుకుని వచ్చారు.ఈ కార్యక్రమంలో దామా మల్లేశ్వరరావు,చిలకపాటి మధు,బెజవాడ ప్రసాద్,గోచిపాలత మోషే,చదలవాడ కొండయ్య,కూనం నరేంద్ర,మోదడుగు వెంకటేశ్వర్లు ,షేక్.సలాం,పులి నాగరాజు,శతాక్షి,ముచ్చు శ్రీను,చవిడిబోయిన కృష్ణా,సంగా రామూర్తి హాజరైయ్యారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి




**కోవూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త :** పెండింగ్ కేసుల పరిష్కారానికి కోర్టుల చుట్టూ తిరుగుతూ విలువైన కాలాన్ని వృథా చేసుకోకుండా రాజీకి వీలు పడే కేసులన్నింటినీ ప్రతి శనివారం జరిగే లోక్ అదాలత్‌లో వాటిని పరిష్కరించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి సి. మురళీధర్ అన్నారు. కోవూరులోని కోర్టు ప్రాంగణంలో శనివారం నిర్వహించిన మెగా లోక్ అదాలత్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ లోక్ అదాలత్‌లో రాజీ అయ్యే కేసులకు పూర్తిస్థాయిలో చట్టభద్రత కూడా ఉంటు ందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రాజీకి వీలుపడే కేసులన్నింటినీ ఈ లోక్ అదాలత్‌లో సులువుగా పరిష్కరించుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ వైజె పద్మశ్రీ పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాదులు ఉన్నారు.

**1183కేసులు పరిష్కారం** కోవూరులోని కోర్టు ప్రాంగణంలో శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో వివిధ కేసులకు సంబంధించి మొత్తం1183 కేసులు పరిష్కారం అయ్యాయి. అందులో క్రిమినల్ కేసులు1090, సివిల్ కేసులు 3, బ్యాంకుకు సంబంధించిన కేసులు 90, కేసులు పరిష్కారమయ్యాయి.

## జాతీయ మెగా లోక్‌అదాలత్‌లో 962 కేసులు రాజీ




**కావలి, ఆగస్టు 13 ప్రభాతవార్త** కావలి కోర్టు సముదాయంలో శనివారం జరిగిన జాతీయ మెగా లోక్‌అదాలత్ కార్యక్రమంలో 962 కేసులు రాజీ చేసినట్లు లోక్‌అదాలత్ చైర్మన్, కావలి సీనియర్ సివిల్ జడ్జి యం.శోభ తెలిపారు. 900 క్రిమినల్ కేసులు, 11 కేసులు, 51 రికవరీ కేసులు ఈ మెగా లోక్‌అదాలత్‌లో పరిష్కరిం పబడ్డాయని న్యాయమూర్తి తెలిపారు. ఈ స్థాయిలో కేసులు రాజీ అయ్యేందుకు సహకరించిన న్యాయవాదులు, పోలీస్,కోర్టు సిబ్బందికి న్యాయమూర్తి శోభ ధన్యవాదాలుతెలిపారు.ఈ కార్యక్రమంలో మేజిస్ట్రేట్ ఎల్.అన్నపూర్ణశ్రీ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సురేంద్రరెడ్డి, లోక్‌అదాలత్ సభ్యులు ఎస్.ఎక్స్.కెనడీ, ఐ.సాయిప్రసాద్, ఎ.శ్రీదేవి, సోషల్ వర్కర్ మాచర్లలు పాల్గొన్నారు.

## వ్యాపారస్తుల ఆత్మీయ సదస్సుకు వ్యాపారులు తరలిరావాలి



**కావలి, ఆగస్టు 13 ప్రభాతవార్త** విజయవాడలో ఈ నెల 17వ తేది జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ వ్యా పారస్తుల ఆత్మీయ సదస్సుకు వ్యాపారులు తరలిరావాలని టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి తటవర్తి వాసు పిలుపునిచ్చారు. కావలి టిడిపి కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు దూండి రాకేష్ ఆధ్వర్యంలో విజయవాడలోని ఎవన్ కన్వెన్షన్ సెంటర్‌లో వ్యాపారస్తుల ఆత్మీయ సదస్సు జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సులో టిడిపి జాతీయ ప్రధా న కార్యదర్శి నారా లోకేష్ ముఖ్యఅతిధిగా పాల్గొంటారని తెలిపారు. ఈ వైసిపి మూడేళ్ళ పాలనలో రాష్ట్రం లో వ్యాపారస్తులపై జరుగుతున్న దాడులు, వేధింపులు, బనాయిస్తున్న రకరకాల పన్నులపై ఈ సదస్సు చర్చిస్తుందని తెలిపారు. వ్యాపారస్తులు దాడులు, వేధింపులకు గురికా కుం డా ప్రశాంత వాతావరణంలో వ్యాపారాలు సాగించుకునేలా ఈ సదస్సు కార్యాచరణ ప్రణాళికను సిద్దం చేస్తుందని తెలిపారు. అందుచేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వ్యాపారస్తులు, తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభా గం కమిటీ సభ్యులు ఈ సద స్సులో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.టిడిపి కావలి నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు కోటా రమేష్, ప్రధాన కార్యదర్శి చవల రామకృష్ణలు పాల్గొని మాట్లాడారు.

## తహసిల్దారు కార్యాలయంలో ఆజాదికా అమృత్ మహోత్సవం



**బుచ్చి ఆగస్టు 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం తహసిల్దారు కార్యాలయంపైన తహసిల్దారు శ్రీనివాసరావు జెండాను ఎగురవేశారు.ఆజాది కా అమృత్ ఉత్సవాలలో భాగంగా తహసిల్దారు కార్యాలయం రెవిన్యూ అధికారులందరు జెండా చేతబూని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా తహసిల్దారు శ్రీనివాసరావు మాటాడుతు 75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు.స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలమే నేటి మన స్వేచ్ఛావాయువులని ఆయన తెలిపారు.ఈకార్య క్రమంలో ఆర్ఐ సుధా,వీఆర్ఓలు రామకృష్ణారెడ్డి,మస్తానయ్య,పావని,పలువురు వీఆర్ఓలు,సిబ్బంది పాల్గొన్నారు.

## 150 మంది గిరిజనులకు అన్నదానం

**కావలి, ఆగస్టు 13 ప్రభాతవార్త** కావలి పట్టణానికి చెందిన ప్రముఖ వస్త్ర వ్యాపారి స్వర్గీయ బొగ్గవరపు రంగనాథరావు జ్ఞాపకార్థకంగా ఆయన సతీమణి సులోచనమ్మ, కుమారుడు బొగ్గవరపు శ్రావణ్‌కుమార్‌లు 150 మంది గిరిజనులకు అన్నదానం చేశారు. కావలి సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో శనివారం చాకిచర్ల గిరిజన సంఘంలో 150 మంది పేదలకు ఎగ్ బిర్యానీ, వడ, పండ్లు, కూల్‌డ్రింక్స్‌తో బొగ్గవరపు కుటుంబం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దాత బొగ్గవరపు సులోచనమ్మ, కుమారుడు శ్రావణ్‌కుమార్, మనవడు జతిన్‌కృష్ణ, మనమరాలు జానిష్య, ప్రముఖ వస్త్ర వ్యాపారి గునుపూడి గిరికుమార్ (ఎర్రగిరి), మధు మాధవరావు, సి.శ్రీకాంత్, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్రలు పాల్గొన్నారు. 150 మంది నిరుపేదల ఆకలి తీర్చిన బొగ్గవరపు కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## టిడిపి నేత రాజు కుటుంబాన్ని పరామర్శించిన విష్ణు



**కావలి, ఆగస్టు 13 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత టి.డి.రాజు కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి పరామర్శించారు. శనివారం కావలి పట్టణ ముసునూరు మద్రిచెట్టు కాలనీలో నివసిస్తున్న రాజు నివాసానికి ఆయన వెళ్లి పరామర్శించారు. టిడిపి నేత రాజు తల్లి తాటిచెట్ల మరియమ్మ రెండు రోజుల క్రితం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆయన కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే విష్ణు వెంట అనంతరాజు కృష్ణంరాజు, కె.గోపీకృష్ణ, అడపాల నిఖిల్, ఎస్.కె.మౌలాలి, రాయల్ కృష్ణయ్య, బత్తుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పంచేడులో ఆజాది కా అమృత్ మహోత్సవ ర్యాలీ




**బుచ్చి ఆగష్టు 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు గ్రామంలో సచివాలయ సిబ్బంది ఆజాదికా అమృత్ మహోత్సవ ర్యాలీని నిర్వహించారు.మువ్వన్నెల జెండా ఎగురవేశారు. సర్పంచ్ సూరా విజయమ్మ ,గ్రామ కార్యదర్శి పడిగిరెడ్డి శ్రీవిద్య,వీఆర్ఓ రామకృష్ణారెడ్డి నేతృత్వంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. స్వాతంత్ర సమరయోదుల త్యాగఫలాన్ని గుర్తు చేసుకున్నారు.ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,వాలింటర్లు పాల్గొన్నారు.

## పేదోళ్ళ ఆకలి తీర్చడమే తన లక్ష్యం



**కావలి, ఆగస్టు 13 ప్రభాతవార్త** పేదోళ్ళకు కడుపు నిండా భోజనం పెట్టి ఆకలి తీర్చడమే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నానని జనసేన నాయకులు, చిరంజీవి యువత పట్టణ అధ్యక్షులు యం.వి.సిద్దు తెలిపారు. పవనన్న అన్నంబండి కార్యక్రమం శనివారం నాటికి 45వ రోజుకు చేరింది. కావలి ఏరియా వైద్యశాల ఆవరణలో ఎం.వి.సిద్దు అన్నంబండిని ప్రారంభించి ప్రతి రోజు వంద మందికి భోజనం అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డొక్కా సీతమ్మ స్పూర్తితో జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ ఆశయాల బాటలో అన్నంబండి ద్వారా 45 రోజులుగా రోజు వంద మందికిపైగా భోజనం అందిస్తున్నానన్నారు. కావలి చుట్టు పక్కల ప్రాంతాల నుంచి ఏరియా వైద్యశాలకు వైద్యం కోసం ఎంతో మంది పేదలు వస్తుంటారన్నారు. వైద్యం అందుకొని ఆకలితో కడుపు మాడ్చుకొని ఇంటికి వెళ్లడాన్ని తాను గమనించానన్నారు. దీంతో అధినాయకుడు పవన్‌కళ్యాణ్ ఆశయాన్ని నెరవేర్చాలన్న సంకల్పంతో ఏరియా వైద్యశాల ఆవరణలో అన్నంబండి ద్వారా పేదల ఆకలితీరుస్తున్నానన్నారు. భగవంతుడు శక్తి ఇచ్చినంత వరకు పేద ప్రజల ఆకలి తీరుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ,కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు,జనసేన నేత తోట వెంకట శేషయ్య,సురేంద్ర, రమణయ్య, కృష్ణ, తిరుపతి, మనోజ్, తోట సాయి, గోపీ, ఆసిఫ్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు బోగోలుకు వ్యవసాయ శాఖా మంత్రి రాక

**బిట్రగుంట, ఆగస్టు 13 ప్రభాతవార్త** బోగోలు మండలంలో ఈ నెల 14వ తేదిన కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ముంగమూరు గ్రామంలో ప్రారంభించనున్న గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాల్గొంటారని కావున ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని తహశీల్దార్ లక్ష్మీనారాయణ తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన రామానాయుడుపల్లి వైసిపి నాయకులు



మర్రిపాడు,ఆగస్ట్13,ప్రభాతవార్త: మర్రిపాడు మండలం రామానాయుడుపల్లి వైసిపి నాయకులు కొప్పోలు వెంకటేశ్వర్లు, తలచీరు పెద్ద హజరత్తయ్య, మన్నెం వెంకటయ్య, మన్నెం వెంగమనాయుడు, పైడి రవి, వేణు , తిరుపతి, రామయ్యలు శనివారం మాజీ ఎంపిపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డిలను కలిశారు.ఈసందర్భంగా గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి, గ్రామంలోని సమస్యల గురించి ఇరువురి దృష్టికి తెచ్చారు. వారు వెంటనే స్పందించి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అందుకు రామానాయుడుపల్లి గ్రామ ప్రజల తరపున వైసిపినాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి



**మర్రిపాడు, ఆగస్ట్13, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని తమ ప్రాణాలను ఫణంగా పెట్టిన ఎంతోమంది మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని ఉపాదిహామీ ఎపిఒ సునీల్‌కుమార్ పేర్కొన్నారు. మర్రిపాడు మండలంలోని నాగినేనిగుంటలో శనివారం ఉపాదిహామీ పనివద్ద కూలీలు, మేట్లు , విద్యార్థులు,టీచర్లతో కలిసి ఎపిఒ సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో ఆజాదికా అమృత్‌మహోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వాతంత్ర్యం కోసం నిస్వార్థంగా పోరాటం చేసిన యోధులు ఏవిధంగా ప్రాణత్యాగం చేశారనేది మనం గుర్తు చేసుకోవాలని, నేటి తరం విద్యార్థులకు వివరించి స్ఫూర్తిని కలిగించాలని పాఠశాలల్లో పిల్లలకు నాణ్యమైన సృజనాత్మక విద్యను అందించి దేశభక్తి భావాలను అలవరచుకునేలా కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై త్రివర్ణపతాకాన్ని ఎగురవేసి మనదేశానికి స్వాతంత్ర్యం సంపాదించిన మహనీయులను మదినిండా స్మరించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, టీచర్లు ,ఇసి మల్లిఖార్జునరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్‌చేజర్ల సురేష్, ఉపాదిహామీ పని కూలీలు, మేట్లు పాల్గొన్నారు.

## ఆజాది కా అమృత్ ర్యాలీ



**బుచ్చి ఆగష్టు 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్ వారు భారీ స్ధాయిలో ఆజాదికా అమృత్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని నగరపాలక చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి జెండాఊపి ప్రారంభించారు. గుర్రాలపైన స్వారీ చేస్తు వీరశివాజీ, రాణాప్రతాప్, ఝాన్సీ రుద్రమదేవిగా చిన్నారులు వేషదారణ వేసి గుర్రాలపైన పురవీధులలో సంచిరించారు. చిన్నారులు భరత




నాట్యం వేసి దేశభక్తి గీతాలతో అలరించారు. భారీ సైజు మువ్వన్నెల జెండాను విద్యార్ధులు చేతబూని పుర వీధులలో ర్యాలీ నిర్వహించారు. పురవీధులన్ని జైజై మాత....భారతమాత అనే నినాదాలతో హోరెత్తా యి. శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్ వద్ద నుండి బైపాస్‌రోడ్డు మీదుగా బయలుదేరి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం మీదుగా ముంబాయి రహదారిలో వెళ్లి జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి చెన్నూరురోడ్డు మీదుగా పార్కు సెంటర్ మీదుగా స్కూల్ వద్దకు చేరుకుంది. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ, అపస్మా జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీదర్, వైసిపి నాయకురాలు బట్టా ప్రవళిక, శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్ కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, అంకిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపల్స్ సుజాతమ్మ, జార్జిరాయ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న రైన్‌బో స్కూల్ విద్యార్దుల ర్యాలీ



**బుచ్చి ఆగష్టు 13 ప్రభాతవార్త** ఆజాది కా అమృత్ ఉత్సవాలలో భాగంగా బుచ్చిరెడ్డిపాళెం రైన్‌బో స్కూల్ విద్యార్దుల ర్యాలీ ఆకట్టుకుంది. కరస్పాండెంట్ చిట్టిబాబు నేతృత్వంలో విద్యార్దులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. బైపాస్‌రోడ్డులోని పాఠశాల వద్ద నుండి ముంబాయి రహదారిలో వెళ్లి జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం చెనూ న్నరురోడ్డు మీదుగా వెళ్లి పాఠశాలకు చేరుకున్నా రు. చిన్నారుల దేశనాయకుల వేషదారణి ఆకట్టుకుంది. విద్యార్దులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విద్యార్దులకు, అధికారులకు, ప్రజలకు, 75వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్దులు, పాల్గొన్నారు.

## రాహుల్ ప్రధాన మంత్రి కావాలని ప్రార్ధనలు



**నెల్లూరుటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త** 2024 ఎన్నికలలో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలని కోరుకుంటూ రొట్టెను డిసిసి అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఉడతా వెంట్రావుకు అంద జేశారు. నెల్లూరు బారాషాహీద్ దర్గాలో చివరి రోజు జరిగిన రొట్టెల పండుగ వేడుకలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు శనివారం దర్గాను సందర్శించి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ స్రవంతి కాంగ్రెస్ నాయకులకు ఆహ్వానం పలికారు. ఈసంధర్బంగా స్వర్ణాల చెరువు దగ్గర డిసిసి అధ్యక్షులు దేవకుమార్‌రెడ్డి 2024 ఎన్నికలలో రా హుల్‌గాంధీ ప్రధాన మంత్రి కావాలని కోరుకుంటూ రొట్టెను నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఉడతా వెంట్రావుకు అందించారు. ఈసంధర్బంగా దేవకుమార్‌రెడ్డి మాట్లాడుతూ 2024 ఎన్నికలలో రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి కావడం తధ్యమని అన్నారు. బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ విధానాలు పట్ల ప్రజలు అనేక సమస్యలు అనుభవిస్తున్నారని, బిజెపి పట్ల ప్రజలు విశ్వాసం కోల్పోయారని అన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభు త్వమేనని రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లామైనార్టీ అధ్యక్షులు అల్లావుద్దీన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గణేష్‌బాబు, మెహాన్‌రెడ్డి, యస్‌సి సెల్ అధ్యక్షులు పవన్, రాజేష్, ఆసీఫ్, ఫజల్ తదితర కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సిఈవోగా భాధ్యతలు స్వీకరించిన చిరంజీవి



**నెల్లూరు కలెక్టరేట్ ఆగస్టు 13 ప్రభాతవార్త** జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇవోగా నియమితులయిన చిరంజీవి శనివారం భాధ్యతలు స్వీకరించారు. విడవలూరు ఎంపిడివోగా పనిచేస్తూ పదోన్నతిపై జిల్లా పరిషత్ సిఈవోగా ఆయన నియమితులవడం విదితమే. డిప్యూటీ సిఈవోగా భాధ్యతలు స్వీకరించిన చిరంజీవికి కార్యాలయ అధికారులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జెడ్పీ చైర్‌పర్సన్



**నెల్లూరు కలెక్టరేట్ ఆగస్టు 13 ప్రభాతవార్త** ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో శనివారం జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలను జరుగుతున్నాయని, యిందులో భాగంగా 3రోజుల పాటు ప్రతి ఇంట జాతీయ పతాకాలను ఎగురవెయ్యాలన్నారు. కాగా హర్ ఘర్ తిరంగ్ లోభాగంగా జెడ్పీ ఇంచార్చ్ సిఈవో నేతృత్వంలో అధికారులు ఉద్యోగులు జాతీయ పతాకాలను చేతపట్టి ర్యాలీ నిర్వహించారు.

## కెనరా బ్యాంకు ఆద్వర్యంలో ఫోటో ఎగ్జిబిషన్

**నెల్లూరు కలెక్టరేట్ ఆగస్టు 13 ప్రభాతవార్త** భారత విభజన సమయంలో ప్రజలు పడ్డ భాదలు, బాదితులను స్మరించుకునేందుకు నెల్లూరులోని కెనరా బ్యాంకు ప్రాంతీయ కార్యలయంలో శనివారం ఫోటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయిన లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ విభజన భయానక దినోత్సం పురస్కరించుకుని విభజన సమయంలో భారతీయ్యులు పడిన భాదలను గుర్తు చేసుకోవాల్సి ఉందన్నారు. విభజన వల్ల అనేక కుటుంబాలు దెబ్బతిన్నాయని పలువురు మరణించారన్నారు. ప్రజల పోరాటాలు, త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఆగస్టు 14వ తేదిని విభజనల భయాందోళన దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఈనేపథ్యంలో కెరరా బ్యాంకు ఆనాటి సంఘటనలను గుర్తు చేస్తూ ఫోటో ఎగ్జిభిషన్‌ను ఏర్పాటు చెయ్యడం అబినందనీయమన్నారు.

## జాతీయ పతాకాలతో జిల్లా అధికారుల సెల్ఫీలు



**నెల్లూరు కలెక్టరేట్ ఆగస్టు 13 ప్రభాతవార్త** ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా పలువురు జిల్లా స్ధాయి అధికారులు శనివారం కలెక్టరేట్ ఆవరణలోని డిఆర్‌డిఏ కార్యాలయం ముందు ఏర్పాటు చేసి సెల్ఫీ పాయింట్ వద్ద జాతీయ పతాకాలను చేతపట్టి సెల్ఫీలు తీసుకున్నారు. డిఆర్‌డిఏ పిడి సాంబశివారెడ్డి, డిపివో ఎం.ధనలక్ష్మి, డ్వామా పిడి వెంకట్రావ్, డిఎంహెచ్‌వో డా.పెంచలయ్య తదితరులు జాతీయ పతాకాలను చేతపట్టి సెల్ఫీలు తీసుకోవడం గమనార్హం

## డాక్టర్ కిషోర్స్‌రత్నంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్



**నెల్లూరు, ఆగస్టు13 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్ధానిక సరస్వతి నగర్ లోని డాక్టర్ కిషోర్స్‌రత్నం పాఠశాలల ఆద్వర్యంలో శనివారం ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌ను ఘంనగా నిర్వహించారు. ఆయా పాఠశాల్లోని విద్యార్ధులు, అధ్యాపకులు జాతీయ జెండాను చేతబూని, స్వతంత్ర సమరయోదుల వేషధారణల్లో భారీ ర్యాలిని నిర్వహించారు. ఈ ర్యాలీని డాక్టర్స్ కిషోర్స్‌రత్నం విద్యాసంస్ధల డైరెక్టర్ డాక్టర్ కృష్ణకిషోర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు స్వతంత్రాన్ని సాధించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్బంగా ఆజాదీకా అమృత్ మహోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రధాని పిలుపు మేరకు దేశ ప్రజలు వారి ఇండ్లపై జాతీయ జెండాను ఎగురవేసి సమైక్యను చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో ప్రోఫైల్స్‌లో జాతీయజెండాను డిపీగా ఏర్పాటుచేసుకోవాలన్నారు. దేశప్రగతికోసం, శాంతి సౌఖ్యాల కోసం ప్రతి ఒక్క విద్యార్ధి తమ వంతు కృషి చేసి బావి భారత పౌరులుగా ఎదగాలన్నదే తమ ద్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసంతి కిషోర్, జిఎం రామూర్తి నాయుడు, మేనేజర్ అజయ్, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లీపురం లేఅవుట్‌లో రూ.70కోట్ల కుంభకోణం



**నెల్లూరురూరల్, ఆగస్టు13 ప్రభాతవార్త** రూరల్ పరిధిలోని అల్లీపురం గ్రామం వద్ద నూతనంగా నిర్మిస్తోన్న ఓ లేఅవుట్‌లో రూ.70కోట్ల అవినీతి కుంభకోణం జరిగిందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటరీ అధ్యక్షులు, మాజీమేయర్ అబ్దుల్‌అజీజ్ విమర్శించారు. ఈవ్యవహారంలో స్ధానిక శాసనసభ్యులు తదితర జిల్లా ముఖ్యఅధికారులకు భాగస్వామ్యం ఉందని ఆరోపించారు. శనివారం సదరు లేఅవుట్‌ను ఆయన టిడిపి నాయకులతో కలసి సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. చరవాణిలో సంప్రదించేందుకు సైతం అధికారులు అందుబాటులో లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అక్రమ లేఅవుట్ వ్యవహారంపై విజిలెన్స్ విచారణ కోరడంతో పాటూ సిబిఐకి లేఖ రాస్తున్నామని హెచ్చరించారు. ఈవిషయమై కలెక్టర్ విచారించి తన నిజాయితీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేఅవుట్‌లో కాలువ ఉందని గుర్తుచేశారు. కాలువను ఆక్రమిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. కాలువను యధాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఇరిగేషన్ కాలువను కాపాడుకుంటామన్న ధీమా వ్యక్తం చేశారు. ఈమేరకు భవిష్య ప్రణాళికను సిద్దం చేస్తున్నామన్నారు. అధికారులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, నాయకులు డాక్టర్ సురేంద్రబాబు, మేకల నరేంద్రరెడ్డి తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## సహస్ర దీపాలంకరణలో కొలువైన ఉత్సవ విగ్రహాలు



**బిట్రగుంట, ఆగస్టు 13 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్ధానంలో శనివారం రాత్రి నిర్వహించిన సహస్ర దీపాలంకరణలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలతో భక్తులకు దర్శనమిచ్చారు. కాగా శనివారం కొండబిట్రగుంటలో ఓ వైపు భక్తుల రద్దీతో తిరునాళ్ళగా కిటకిటలాడింది. భక్తులకు అన్నదానం, ప్రసాదాన్ని అందజేశారు.

## స్వాతంత్ర్య స్ఫూర్తితో నవసమాజ నిర్మాణం




**నెల్లూరురూరల్, ఆగష్టు13 ప్రభాతవార్త** స్వాతంత్ర్య స్ఫూర్తితో నవసమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని మాజీమంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను శనివారం నగరంలోని ఆనం నివాసంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రాంగణంలో ఆయన ప్రారంభించారు. ఈసందర్బంగా మాట్లాడుతూ, మహాత్ముల త్యాగఫలంగా ఏర్పడిన స్వాతంత్ర ం వేడుకల్లో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. మహనీయుల ఆశయాలే ఆదర్శంగా ముందుకు సాగుతామని వెల్లడించారు. జాతీయ జెండాను ఎగురవేసి జెండావందనం చేశారు. విద్యార్ధులు ప్రదర్శించిన ఆటాపాటా అందరినీ అలరించాయి. విద్యార్ధులు, తల్లిదండ్రులు అధికసంఖ్యలో హాజరయ్యారు.

## విధ్వంసాలకు పాల్పడుతున్న అనిల్

**నెల్లూరు ఆగస్టు 13, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని 4వ డివిజను, జాఫర్ కాలువ ప్రాంతవాసులకు ప్రత్యామ్నాయం చూపకుండా ఇళ్ళు తొలగించబోమని మూడు రోజులనాడు మాట ఇచ్చిన ఎమ్మెల్యే అనిల్‌కుమార్ నేడు, వాటిని తొలగించేందుకు కుట్రలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి ధ్వజమెత్తారు. శనివారం నగరంలోని జాఫర్‌సాహెబ్ కాలువ ప్రాంతవాసులు ఇచ్చిన సమాచారం మేరకు కోటంరెడ్డి అక్కడ పర్యటించి అక్కడ స్ధానికులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువ గట్టు మీద నివసించే వారి ఇళ్ళను కూల్చితే చూస్తూ ఊరుకోబోమని కోటంరెడ్డి హెచ్చరించారు. ఇల్లు తొలగించండలో భాగంగా గత రాత్రి నుంచి జాఫర్ సాహెబ్ కాలువ ప్రాంతంలో అధికారులు కరెంటు కట్ చేశారని ఆయన వెల్లడించారు. నిరుపేదల ఇళ్ళు తొలగించాలని చూస్తె ఊరుకోబోమని హెచ్చరించారు. అనిల్ కుమార్ అధికారంలోకి వచ్చిననాటి నుండి వెంకటేశ్వరపురంలోని జహీర్ ఇంటిని ధ్వసం చేయించాడన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని విధ్వంస కారకుడుగా తయారైయ్యాడని కోటంరెడ్డి ఆరోపించారు. కూలీనాలీ చేసుకునే ఏపూటకి ఆపూట పొట్ట నింపుకునే నిరుపేదలపైనా నీ ప్రతాపం అంటూ ఆయన విమర్శించాడు. కోర్టుకి వరుసగా మూడు రోజులు సెలవులు ఉండటంతో బాధితులు ఏవరు కోర్టుకు వెళ్ళకుండా ఉండేందుకు ఎత్తుగడ వేశారని, ఇళ్ళను కూల్చితే మాత్రం తీవ్ర పరిణామాలు చూడాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. సర్వేపల్లి కాలువ గట్టు మీద నివసించే వారి విషయంలో కూడా ఇదే జరిగిందని శ్రీనివాసులురెడ్డి గుర్తుచేశాడు. మూడు నెలల్లో కాలువ పనులు పూర్తి చేస్తామని నమ్మించి అక్కడ ఉండే వారిని బాడుగ ఇళ్ళలోకి పంపించి, వారిని రోడ్డు పాలు చేశాడని ఆరోపించాడు. అధికారం ఉంది కదాని విర్రవీగితే ప్రజాబలంతో వారి అధికారమదాన్ని తగ్గిస్తానని కోటంరెడ్డి పేర్కొన్నారు. జాఫర్ సాహెబ్ కాలువ ప్రాంతంలోని నిర్వాసితులకు టీడీపీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బాధితులతో మాట్లాడిన అనంతరం ఆయన కలెక్టర్‌కు ఫోన్ చేసి విషయం వివరించారు. తదుపరి సిపిఎం నేతలతో కలిసి సబ్‌స్టేషన్ ముట్టడికి ప్రయత్నించారు. ఆర్డీఓ, ఎమ్మార్వో ఇరిగేషన్ అధికారులతో శ్రీనివాసులురెడ్డి విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కువ్వారపు.బాలాజీ, మామిడాల.మధు, శశికుమార్, అరవ.కిషోర్, తంబీ.సుజన్‌కుమార్, రామగిరి.సుబ్బు, బల్‌రెడ్డి, శ్రీలక్ష్మి, తులసి, సీపీఎం నేతలు, స్ధానికులు పాల్గొన్నారు.

## 2024లో కూడా జగన్‌మోహన్‌రెడ్డి సిఎం : ప్రసన్న



**ఇందుకూరుపేట ఆగష్టు 13 ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలం కొరుటూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కోవూరు శాసనసభ్యులునల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతుముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కోవూరు నియోజకవర్గంలోగడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని 1 వ తేది నుండి ప్రారంభించి శనివారం కొరుటూరుగ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. దేశంలో ఏ ముఖ్యమంత్రిచేయని విధంగా మన ముఖ్యమంత్రి అనే సంక్షేమపధకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. ముఖ్యమంత్రి విజయవాడలో బటన్ నొక్కితే పార్టీలకు అతీతంగా ,వర్గాలకు అతీతంగా లబ్దిదారుల అకౌంట్‌లో నిధులు జమ అవుతున్నట్లు తెలిపారు. ఒక్కోక్క లబ్దిదారుని అకౌంట్‌లో లక్ష రూపాయాల నుండి 11 లక్షల వరకు జమ అయినట్లు తెలిపారు. ఇప్పటి వరకు లక్ష 65 వేల కోట్లు సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు చేసినట్లు తెలిపారు. దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి మనకు అందించిన కోహినూరు వజ్రమే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రశంసించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా కొరుటూరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కోటి రూపాయాల నిధులతో సైడ్ డ్రైన్స్, రెండో ఆర్‌ఒ ప్లాంట్లు, 45 మంది లబ్దిదారులకు ఇండ్ల పట్టాల పంపిణి, 20 లక్షల రూపాయాలతో శ్మశానానికి ప్రహారీ గోడ నేర్మిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ మవూలూరు శ్రీనివాసులురెడ్డి, జడ్‌పి వైస్ చైర్మన్ జయలక్ష్మమ్మ, డిఎల్‌డిఎ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, స్ధానిక వైసిపి నాయకులు ఎస్‌కె షఫి, వివిధ శాఖల అధికారులు స్ధానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మిట్టపాళెంలో మంత్రికి ఘనస్వాగతం




**ముత్తుకూరు, ఆగస్టు13, ప్రభాతవార్త:** మండలంలోని దొరువులపాలెం పంచా యతీలోని మూడవరోజు మిట్టపా ళెంలో వ్యవసాయశాఖామంత్రి కాకాని.గోవ ర్ధనరెడ్డికి వై.సి.పి సీనియర్ నాయకులు దువ్వూరు విశ్వమో హనరెడ్డి, దువ్వూ రు.నిరంజనరెడ్డి, యోత్ మండ లాద్య క్షుడు తేజారెడ్డి ఘనస్వాగతం పలికారు. అడుగడుగున మిట్టపాలెం వాసులు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ఈసంద ర్బంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రరాష్ట్రాన్ని స్వర్ణయుగంగా తీసుకెళు తున్నారన్నారు.. పార్టీలకతీతంగా అర్హులైన పేదలకు సంక్షేమపదకాలు అందజేయడం జరుగుతుందన్నా రు. సచివాలయ వ్యవస్త తీసుకురావడంవల్ల ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు సులభతరం అయింద న్నారు. ఆర్దికలోటు వున్నప్పటికి సంక్షేమపదకాలు అర్హు లైన పేదలకు అందించేందుకు ముఖ్యమంత్రి చేస్తున్న చొరవ అభినందనీయమన్నారు. ఇచ్చిన మాటకు కట్టు బడి ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళు తున్నా రన్నారు. గడపగడపకు వెళ్లినాసరే ప్రజలుబ్రహ్మరథం పడు తున్నారన్నారు. అందుకు నిదర్శనం సి.ఎం చేసిన మంచిపనులేనని అన్నారు. మండలపార్టీ కన్వీనర్ మెట్టా విష్ణువర్ధనరెడ్డి, మునుకూరు.ం వికుమార్‌రెడ్డిఎం.పి.పి గండవరం. సుగుణ, జట్.పి.టి.సి బందిల. వెంకటరమణయ్య, కోఆప్షన్ సబ్యులు జమీల్, వివిద పంచాయతీల సర్పంచ్‌లు అదికారులు పాల్గొన్నారు.